# కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


భిక్కనూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


దోమకొండ మండలం అంచనూర్‌లో..

## గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

భిక్కనూరు/బీబీపేట్/ కామారెడ్డి రూరల్/ దోమకొండ, అక్టోబర్ 30: కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సోమవారం భిక్కనూర్, బీబీపేట్, రాజంపేట్, కామారెడ్డి రూరల్, దోమకొండ మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీబీపేట మండల కేంద్రంతో పాటు మందాపూర్ కోనాపూర్, జనగామ, ఇస్సానగర్ తదితర గ్రామాల్లో బూత్ స్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కామారెడ్డి రూరల్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో సర్పంచ్ సాగర్ గౌడ్, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దోమకొండ మండల కేంద్రంతో పాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల, సీతారాంపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కామారెడ్డి రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో..


బీబీపేట మండలం మందాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ లో పలువురి చేరిక


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ

మాచారెడ్డి, అక్టోబర్ 30 : మండలంలోని సోమార్‌పేట గ్రామంలో ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 28 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బూక్య నర్సింహులు, మాచారెడ్డి విండో చైర్మన్ పూల్‌చంద్, మోహన్, రవినాయక్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు ఏర్పాట్లు పూర్తి


గజ్యానాయక్ తండా ఎక్స్‌రోడ్డు వద్ద సభావేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి/మాచారెడ్డి, అక్టోబర్ 30 : కామారెడ్డితోపాటు మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి కేటీఆర్ రానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులు పూర్తిచేశారు. జిల్లా కేంద్రంలోని వీక్లి మార్కెట్‌లో సభాస్థలిని ఏర్పాటు చేశారు. సభాస్థలికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గజ్యానాయక్‌తండా గ్రామంలో ఏర్పాట్లను జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం సోమవారం పరిశీలించారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు హంజీనాయక్, శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.

## రేపు దోమకొండలో కేటీఆర్ సభ

దోమకొండ, అక్టోబర్ 30: దోమకొండ మండలం కేంద్రంలో మంత్రి కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. దోమకొండ, బీబీపేట్ ఉమ్మడి మండలాలకు సంబంధించిన బహిరంగ సభలో పాల్గొననుండడంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూనియర్ కళాశాల ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేశారు. జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారదా నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రభాకర్ రెడ్డి కోలుకోవాలని పూజలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట్, అక్టోబర్ 30: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ..ప్రభాకర్‌రెడ్డి స్వస్థలం తుజాల్ పూర్ అని, ఆయన గ్రామంలో కట్టించిన ఆలయంలో త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.

## జాజాలకు మద్దతుగా ప్రచారం

రాజంపేట;అక్టోబర్ 30 : మండలంలోని కొండాపూర్ గ్రామ పరిధి ఉన్న ఇనాం తండాలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి అభ్యర్థి జాజాల సురేందర్‌కు మద్దతుగా సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు గణేశ్, నారాయణ గౌడ్, లక్ష్మణ్, దత్తయ్య, దిలీప్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టేక్రియాల్ వద్ద వాహనాల తనిఖీ

కామారెడ్డి రూరల్ , అక్టోబర్ 30: కామారెడ్డి మండలం టేక్రియాల్ గ్రామ శివారులో 44 వ జాతీయ రహదారి వద్ద పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ నుంచి కామారెడ్డి వైపునకు వెళ్లే వాహనాలను తనిఖీ చేయగా.. ఒకరి వద్ద రూ. 95,900 లభించగా సీజ్ చేశారు.ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు, ప్రజలు సహకరించాలని దేవునిపల్లి ఎస్సై రాజు కోరారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, అక్టోబర్ 30 : ఎన్నికల అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామారెడ్డి నియోజకవర్గం పీవో, ఏపీవో , పోలింగ్ సిబ్బందికి సోమవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధుల నిర్వహించే అధికారులు, సిబ్బంది శిక్షణ తరగతులను ఆషామాషీగా తీసుకోకుండా సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. పోలింగ్‌డే సందర్భంగా పీవోలు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలను వివరించారు. ఎన్నికలైన తర్వాత ఈవీఎంల బాధ్యత పీవోలదే అని స్పష్టం చేశారు. ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, శిక్షకులు పాల్గొన్నారు.

**పీవో, ఏపీవోలకు శిక్షణ**

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 30 : బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన ప్రొసీడింగ్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈవీఎంలో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు చేపట్టాల్సిన చర్యలను సాంకేతిక నిపుణులు వివరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బీబీపేట్, అక్టోబర్ 30: బీబీపేట్ గ్రామానికి చెందిన దొంతుల మల్లేశం గల్ఫ్ దేశంలో మృతిచెందగా.. బాధిత కుటుంబానికి జనగామ గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ సాయికుమార్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిద్దరాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు శేఖర్, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, రాజు, రాములు, బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి శేఖర్, బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు మల్లేశం, బాబు, ఎల్లం, పాత స్వామి, గౌస్, నాని, వంశీ, ప్రవీణ్, స్వామి పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు

కామారెడ్డి,అక్టోబర్ 30 : బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నవంబర్ 4 న తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లోని జలవిహార్‌లో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు వైద్య అమృతరావు,గజ్జల భిక్షపతి, సీనియర్ న్యాయవాదులు రామారావు, నంద రమేశ్, నిమ్మ దామోదర్ రెడ్డి,లక్ష్మణ్ రావు, శ్రీధర్, గంగాధర్, శేషు, అన్సర్ అలీ,రవీందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.